



**శ్రీ నరేంద్ర మోది**

గౌ॥ ప్రధాన మంత్రి

# నవీన రైల్వే
# నవ్యాంధ్రప్రదేశ్

(2014 - 23*)



(మార్చి 2023* వరకు)



“ దేశం యొక్క గతి రైల్వేతోనే...
ప్రగతి కూడా రైల్వేతోనే. ”

**శ్రీ నరేంద్ర మోది**
గౌ॥ ప్రధాన మంత్రి



सत्यमेव जयते

# ముందుమాట



## అరుణ్ కుమార్ జైన్

జనరల్ మేనేజర్
దక్షిణ మధ్య రైల్వే

భారతీయ రైల్వే అన్ని రంగాలతో అనుసంధానంగా ఉంటూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతోపాటు భారతదేశ పురోగతికి, ఆర్థిక మరియు పారిశ్రామిక ప్రగతిరథ చక్రాల కదలికకు చోదక శక్తిగా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధి చెందుతూ అత్యంత ఆధునిక వ్యవస్థగా రూపుదిద్దుకోవడం ద్వారా దేశ ప్రజల జీవితాల్లో నాణ్యతతో కూడిన మార్పును తీసుకురావాలన్న భారతదేశ గౌ॥ ప్రధాన మంత్రి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అనేక చర్యలు ఊపందుకున్నాయి.

రైల్వే ప్రణాళికలను అమలు చేయడంలో భారతీయ రైల్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తోంది. జాతీయ అవసరాలను తీర్చడంతో పాటుగా రైల్వే సేవలను అమలుపరచడంలో ద్విముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది: రాష్ట్ర పరిధిలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రైల్వే నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంతో పాటుగా దక్షిణ భారతదేశాన్ని దేశంలోని మిగతా ప్రాంతాలకు అనుసంధానాన్ని కల్పించడంలో కీలకమైన పాత్రను పోషించడం జరుగుతోంది.

గత 9 సంవత్సరాల కాలంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే అభివృద్ధి క్రమంలో ప్రధాన మైలురాళ్ళను అధిగమిస్తూ అత్యుత్తమ పని తీరుకు సాక్ష్యంగా నిలిచింది. గత 9 సంవత్సరాల కాలంలో 2014-15 సంవత్సరంతో పోలిస్తే రూ.1,105 కోట్లుగా ఉన్న రైల్వే ప్రాజెక్టుల మూలధన పెట్టుబడులు 2022-23 సంవత్సరానికి భారీగా 7 రెట్లు కన్నా ఎక్కువగా పెరిగి రూ.8,406 కోట్లకు చేరుకున్నాయి. రైల్వే నెట్‌వర్క్‌లో 310 కిమీల నూతన మరియు 942 కిమీల డబ్లింగ్, ట్రిప్లింగ్ మరియు క్వాడ్రూప్లింగ్ రైల్వే లైన్లు నిర్మించబడినవి. మౌలిక సదుపాయాల కల్పనలో సామర్థ్య పెంపుతో సహా ఇతర పనులలో వేగవంతంగా వృద్ధి చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైలు ప్రయాణం అత్యంత ఆహ్లాదకరంగా మరియు సౌకర్యవంతమైనదిగా రూపుదిద్దుకుంటూ సరికొత్త నిర్వచనాన్ని సంతరించుకుంది. రైల్వే స్టేషన్ల డిజిటలీకరణ, రైల్వే స్టేషన్లు మరియు రైళ్ళలో పరిశుభ్రతను గరిష్ట స్థాయిలో అమలు చేసేందుకు స్వచ్ఛ్ రైల్ - స్వచ్ఛ్ భారత్ వ్యవస్థ అమలు మరియు ప్రయాణికుల సౌకర్యాలు/వసతుల ప్రమాణాలను పెంపొందించడం మరియు స్టేషన్లను 'దివ్యాంగహితం'గా తీర్చిదిద్దడం వంటి చర్యలు తీసుకోబడినవి. రైల్వే ప్రణాళికల్లో భద్రత మరియు సురక్ష అనేవి మరో ప్రధానాంశం. ప్రతీ ప్రణాళిక అమలులోను పర్యావరణాన్ని పరిరక్షించడం, పర్యావరణహిత చర్యలను చేపట్టడం పై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతోంది.


కోవిడ్-19 మహమ్మారి దేశ సామర్థ్యానికి అతి పెద్ద సవాలును విసిరింది. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జాతీయ అవసరాలను తీర్చడంతో పాటుగా లాక్‌డౌన్ సమయంలో మౌలిక సదుపాయాల కల్పన మరియు ఇతర పనులను కూడా చేపట్టింది. ఈ సమయంలో రాష్ట్రం నుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు పాలను, ఇతర నిత్యావసరాలను రవాణా చేసేందుకు సమయసారణి ప్రకారం నడిచే పార్సిల్ రైళ్ళు నడుపబడినవి. మరో సరికొత్త ఆవిష్కరణలో భాగంగా, దక్షిణ భారతంలో మొట్టమొదటి కిసాన్ రైలు రాష్ట్రం నుండి వ్యవసాయోత్పత్తులను ఢిల్లీ మార్కెట్‌కు చేర్చేందుకు వీలుగా నడుపబడింది.


భారతీయ రైల్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అన్ని ప్రణాళికల అమలు పై విశ్వాసాన్ని, అన్ని వేళలా అత్యుత్తమ సేవలను, వాటి సాకారాన్ని ఆశించవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తమ సరియైన ఆకాంక్షలను నెరవేర్చుకొనే దిశగా భారతీయ రైల్వే అమలు పరిచే ప్రణాళికల పై విశ్వాసాన్ని ఉంచి వాటి సాకారాన్ని ఆశించడంలో ఎటువంటి సంకోచం లేదు. రైల్వేతో ప్రజలకున్న అనుబంధం చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# మూలధన పెట్టుబడిలో వృద్ధి

- 2014-15 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-24 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన వార్షిక బడ్జెట్ రైల్వే గ్రాంటు 7 రెట్ల కన్నా ఎక్కువగా పెరుగుదల

- 2009-14 సగటు బడ్జెట్ కేటాయింపు కంటే 2014-23లో సగటు బడ్జెట్ కేటాయింపు 5 రెట్లు ఎక్కువ




- వివిధ ప్రాజెక్టులకు కేటాయించబడిన బడ్జెట్ రాష్ట్రాలవారీగా విభజించబడనప్పటికి ప్రాజెక్టువారి వ్యయంగా ప్రతిఫలింపబడినదని గమనించగలరు.



గుంటూరు-తెనాలి డబ్లింగ్ & విద్యుదీకరణ


# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి



రాపూర్ మరియు చెర్లోపల్లిల మధ్య నిర్మింపబడిన 6.6 కిమీ. సొరంగం – భారతీయ రైల్వేల్లో అత్యంత పొడవైన విద్యుదీకరించబడిన సొరంగం

### గత 9 సంవత్సరాలలో పూర్తి చేయబడిన పనులు


- 370 కిమీ. పొడవు గల కొత్త రైల్వే లైన్లు పూర్తి చేయబడినవి
- 942 కిమీ. పొడవు గల డబ్లింగ్, ట్రిప్లింగ్ మరియు క్వాడ్రుబ్లింగ్ పనులు పూర్తి చేయబడినవి
- 2009–14 కాలంలో ప్రతి సంవత్సరానికి 2 కిమీ. చొప్పున వేయబడిన కొత్త రైల్వే లైన్లతో పోల్చినట్లయితే 2014–23 లో సుమారుగా 41 కిమీ. కొత్త రైల్వే లైన్లు పూర్తి చేయబడినవి



# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

### ఫాస్ట్ ట్రాకింగ్ విద్యుదీకరణ

- ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రైల్వే లైన్ల డబ్లింగ్ మరియు విద్యుదీకరణ మంజూరు చేయబడినది
- 2009–14 సంవత్సరంలో ట్రాక్‌ల సగటు విద్యుదీకరణ 58 కిమీలుగా ఉండగా 2014–23 సంవత్సరంలో 210 కిమీలకు పెంపొందించబడినది
- 2014 నుండి 1,889 రూట్ కిమీలు విద్యుదీకరించబడినవి
- దీనికి అదనంగా 1,210 ట్రాక్ కిమీల (డబుల్ లైన్, ట్రిప్లింగ్, క్వాడ్రిప్లింగ్, సైడింగ్‌లతో) 2014 నుండి విద్యుదీకరించబడినవి




### ప్రయోజనాలు

- అవాంతరాలు లేని అనుసంధానం
- వేగవంతమైన రైళ్ళు
- పర్యావరణ హితం
- తక్కువ ఇంధన వ్యయం


గుంటూరు – తెనాలి సెక్షన్ విద్యుదీకరణ


గుంతకల్లు – కల్లూరు సెక్షన్ విద్యుదీకరణ

# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

## 2014 సంవత్సరం నుండి పూర్తి చేయబడిన ప్రధాన ప్రాజెక్టులు

### కొత్త రైల్వే లైన్లు

- నంద్యాల – ఎర్రగుంట్ల
- ఓబులవారిపల్లి – వెంకటాచలం
- కడప – పెండ్లిమర్రి
- రాయదుర్గ్ – దొడ్లహల్లి
- న్యూ పిడుగురాళ్ల – శావల్యపురం



ఓబులవారిపల్లి – వెంకటాచలం కొత్త రైల్వే లైను

### రైల్వే లైన్ల డబ్లింగ్

- కృష్ణపట్నం – వెంకటాచలం
- మట్‌మారి – మంత్రాలయం రోడ్డు
- గుంతకల్లు – కల్లూరు
- గుంటూరు – తెనాలి
- విజయవాడ – భీమవరం టౌన్ – నర్సాపూర్, గుడివాడ – మచిలీపట్నం, నిడుదవోలు – భీమవరం
- గుంటూరు – సాతులూరు
- మునుమాక – శావల్యపురం
- చీకటిగలపాలెం – తొర్లపాడు
- బెతంచర్ల – మల్కాపురం
- డోన్ – మద్దికెర
- కొత్తవలస – శృంగవరపుకోట
- గుత్తి – ధర్మవరం
- గుత్తి బైపాస్ లైన్

### రైల్వే లైన్ల ట్రిప్లింగ్ / క్వాడ్రూప్లింగ్

- గోపాలపట్నం – కొత్తవలస 4వ లైన్
- కొత్తవలస – విజయనగరం 3వ లైన్
- చీరాల – కరవడి 3వ లైన్
- సింగరాయకొండ – మనుబోలు 3వ లైన్

### రైల్వే రూట్ల విద్యుదీకరణ

- గుత్తి – ధర్మవరం (2వ లైన్‌తో సహా)
- గుంతకల్లు–మంత్రాలయం రోడ్డు (2వ లైన్‌తో సహా)
- గుత్తి – పెండేకల్లు
- గుంటూరు – గుంతకల్లు (1వ లైన్)
- నల్లపాడు – సాతులూరు (2వ లైన్)
- డోన్ – మద్దికెర (2వ లైన్)
- గుంతకల్లు – కల్లూరు (2వ లైన్‌తో సహా)
- నల్లపాడు – పొందుగుల
- ధర్మవరం – విదురాశ్వత్థ
- ఓబులవారిపల్లి – వెంకటాచలం
- ధర్మవరం – పాకాల
- విజయవాడ – భీమవరం టౌన్ – నర్సాపూర్ (2వలైన్ తో సహా)
- నర్సాపూర్ – నిడదవోలు (2వలైన్ తో సహా)
- గుడివాడ – మచిలీపట్నం (2వలైన్ తో సహా)
- గుంటూరు – తెనాలి (2వ లైన్)
- చీరాల – కరవడి (3వ లైన్)
- సింగరాయకొండ – మనుబోలు (3వ లైన్)
- తెనాలి – రేపల్లె
- వీరాపూర్ – గుంతకల్లు
- నడికుడి – మాచర్ల
- కొత్తవలస – శృంగవరపుకోట
- విజయనగరం – కూనేరు
- గోపాలపట్నం – విజయనగరం (3వ లైన్)
- బొబ్బిలి – సాలూర్
- మునుమాక – సావల్యపురం (2వ లైన్)
- చీకటిగలపాలెం – తార్లుపాడు (2వ లైన్)
- బేతంచర్ల – మల్కాపురం (2వ లైన్)

# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి



న్యూ పిడుగురాళ్ళ - శావల్యపురంల మధ్య కొత్త రైల్వే లైను




విజయవాడ - కొండపల్లి సెక్షనులో ప్రధాన వంతెన

# లెవల్ క్రాసింగ్ గేట్ల తొలగింపు





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిమిత ఎత్తు గల సబ్‌వేలను నిర్మిస్తూ లెవల్ క్రాసింగ్ గేట్ల తొలగింపు






- భద్రతను పెంచేందుకుగాను అక్టోబరు 2018 చివరికల్లా కాపలా లేని అన్ని 360 గేట్ల (యుఎంఎల్‌సి)ను తొలగించడం జరిగింది
- కాపలాతో కూడిన లెవెల్ క్రాసింగ్ గేట్లు దశలవారీగా తొలగింపబడుచున్నవి
- ఏప్రిల్ 2014 నుండి 273 కాపలా గల లెవెల్ క్రాసింగ్ గేట్లు తొలగింపబడినవి

# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

## రోడ్డు ఓవర్/అండర్ బ్రిడ్జిలు (ఆర్ఓబి/ఆర్యుబి)

- ➢ అవాంతరాలు లేని మరియు సురక్షితమైన రోడ్ ట్రాఫిక్ మార్గం సుగమం
- ➢ రైళ్ళ వేగాన్ని పెంపొందించడం మరియు అదనపు భద్రత






గుంటూరు సమీపంలో రోడ్ అండర్ బ్రిడ్జి



అనంతపురం సమీపంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి

# సామర్థ్యం పెంపుదల

**2014 నుండి పూర్తి చేసి ప్రారంభించబడిన పనులు**

- కవచ్ – భద్రత పెంపుకు భారతీయ రైల్వే స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆటోమెటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టంను అలంపూర్ రోడ్ – ఢోన్ స్టేషన్ల మధ్య ఏర్పాటు చేయబడింది.
- 300 ఎలక్ట్రిక్ లోకోల సామర్థ్యంతో విశాఖపట్నం వద్ద ఎలక్ట్రిక్ లోకో షెడ్ అభివృద్ధి
- 200 ఎలక్ట్రిక్ లోకోల సామర్థ్యంతో విజయవాడ వద్ద ఎలక్ట్రిక్ లోకో షెడ్ అభివృద్ధి
- వేమూరు, గాజులపల్లి, సంతమాగలూరు మరియు చెరువుమాధవరం స్టేషన్ల వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రైలు రాకపోకలలో పెరుగుదలకు వీలుగా) అభివృద్ధి చేయబడినది
- గుంటూరు స్టేషను వద్ద క్యాంటెక్ (సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ మెయింటెనెన్స్ టెక్నాలజీ) డిజైన్‌తో అదనపు పిట్‌లైన్లు ఏర్పాటు చేయబడినవి




- విశాఖపట్నం, తిరుపతి, రేగుపాలెం, ఎలమంచిలి, అన్నవరం, నవాబుపాలెం మరియు రవికంపాడు స్టేషన్ల వద్ద క్రాస్ ఓవర్లు మరియు కామన్ లూప్‌లు అభివృద్ధి చేయబడినవి
- నల్లపాడు స్టేషను వద్ద షంటింగ్ నెక్ పొడిగింపు
- గూడూరు స్టేషను వద్ద అదనపు ప్లాట్‌ఫాం మరియు స్టేషను యార్డు యొక్క పునర్నవీకరణ
- అరకు మరియు మర్రిపాలెం వద్ద ఆర్‌పిఎఫ్ బ్యారక్‌ల ఆధునీకరణ
- విశాఖపట్నం వద్ద ప్రత్యేకమైన కోచ్ వాటరింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయబడినది
- గార్లదిన్నె, తాటిచెర్ల, ఎద్దులదొడ్డి మరియు చంద్రగిరి స్టేషన్ల వద్ద అదనపు లూప్ లైన్లు నిర్మించబడినవి
- రామలింగయ్యపల్లి, కృష్ణమ కోన, సంగంజాగర్లమూడి, తిరుచానూర్, బొమ్మసముద్రం స్టేషన్ల వద్ద కొత్త క్రాసింగ్ స్టేషన్లు నిర్మించబడినవి
- ఇందుపల్లి, రొంపిచర్ల మరియు నకిరేకల్లు వద్ద మూడు బ్లాక్ స్టేషన్ల ఏర్పాటు
- సెక్షన్ సామర్థ్యని పెంచడానికి 14 సెక్షన్‌లలో నూతన ఇంటర్‌మీడియట్ బ్లాక్ సిగ్నలింగ్ (ఐబిఎస్) ఏర్పాటు



ఎలక్ట్రిక్ లోకో షెడ్, విశాఖపట్నం



తిరుచానూర్ క్రాసింగ్ స్టేషన్

# సామర్థ్యం పెంపుదల

**2014 నుండి పూర్తి చేసి ప్రారంభించబడిన పనులు**

- 343 రూట్లతో దక్షిణ మధ్య రైల్వేలోనే భారీ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టంతో గుత్తి యార్డ్ పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకోచ్చింది.
- 260+ రూట్లతో సెంట్రలైజ్డ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టంతో రాజమండ్రి యార్డ్ పూర్తి స్థాయిలో పునర్నిర్మించబడింది. గోదావరి వంతెన నుండి ఒకేసారి వచ్చివెళ్లే రైళ్ళ రాకపోకలకి సౌకర్యవంతంగా ఉంది.
- రాజమండ్రి వద్ద 2 అదనపు ప్లాట్‌ఫారం లైన్లు & తిరుచనూరు వద్ద ఒక అదనపు ప్లాట్‌ఫారం లైన్ నిర్మాణం
- అదనపు స్టెబ్లింగ్ లైన్ మరియు అదనపు రన్నింగ్ లైన్ తో సహా 213 రూట్ల సెంట్రలైజ్డ్ ఆర్ఆర్ఐతో తిరుపతి యార్డ్ అందుబాటులోకి వచ్చింది




- ఐఓసిఎల్ సైడింగ్‌కు లీడ్ లైన్‌తో సహా 3 నూతన క్రాస్ ఓవర్లు, 2 టర్న్‌ఔట్స్, 2 షూట్ లైన్స్‌తో నక్కనదొడ్డి యార్డ్ ఆధునీకరణ.
- కాజీపేట – విజయవాడ – గూడూరు మధ్య స్వర్ణబుజి రూట్లో మరియు రేణిగుంట – వాడి మధ్య స్వర్న వికర్ణ రూటులో గంటకు 130 కీమీ గరిష్ఠ వేగం పెంపుతో రవాణాకు అనుమతి మంజూరు.
- బిక్కవోలు, నవాబ్‌పాలెం, ఎలమంచిలి, బిట్రగుంట & అమ్మనబ్రోలు వద్ద 1,500 మీటర్ల (సాధారణ లూప్ లైన్ పొడవుకు రెండింతలు) పొడవుతో దక్షిణ మధ్య రైల్వేలో భారీ లూప్ లైన్ల నిర్మాణం
- సిఆర్ఎస్ తిరుపతి 2022-23 మధ్యకాలంలో 1270 కోచులను పిఒహెచ్ చేయడం ద్వారా రికార్డు స్థాపన
- ప్రస్తుత క్యాబిన్‌లను పున:రూపకల్పన చేస్తూ న్యూ బల్బ్ క్యాబిన్ ఏర్పాటుతో విజయవాడ యార్డ్ ఆధునీకరణ


తిరుపతి యార్డ్


రాజమండ్రి యార్డ్

# స్టేషన్ల పై దృష్టి

## కొత్తగా నిర్మించబడిన స్టేషన్ భవనాలు

**2014-23 కాలంలో 14 నూతన స్టేషన్ భవనాల నిర్మాణం**



జమ్మలమడుగు



కోయిలకుంట్ల




నొస్సం



ప్రొద్దుటూరు



గుంతకల్లు

# అభివృద్ధి చేయబడిన / కొత్తగా నిర్మింపబడిన స్టేషన్లు

**స్టేషన్ భవనాలు/ముఖ ద్వారాలకు అభివృద్ధి పనులు**

➢ 2014–23 మధ్య కాలంలో 59 స్టేషన్ల వద్ద స్టేషన్ భవనాలు/ముఖ ద్వారాల అభివృద్ధి పనులు పూర్తి చేయబడినవి




గుంతకల్లు



ధర్మవరం




సామర్లకోట



కర్నూలు సిటీ




గుంటూరు




మంత్రాలయం రోడ్

# స్టేషన్ పునరాభివృద్ధి

ప్రపంచ స్థాయి సౌకర్యాలను సొగసైన లక్షణాలతో అందించడానికి మరియు స్టేషన్‌లకు సౌందర్య రూపాన్ని అందించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ "రైల్వే స్టేషన్ల యొక్క పునరాభివృద్ధి" ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టింది.

### తిరుపతి స్టేషన్ పునరాభివృద్ధి



- దక్షిణ మధ్య రైల్వే 2022 మే నెలలో తిరుపతి స్టేషన్ యొక్క పునరాభివృద్ధి ప్రాజెక్టును చేపట్టింది, ఈ ప్రాజెక్టును దాదాపు రూ. 300 కోట్లు వ్యయంతో 33 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### నెల్లూరు స్టేషన్ పునరాభివృద్ధి



- దక్షిణ మధ్య రైల్వే 2022 ఆగస్టు నెలలో నెల్లూరు స్టేషన్‌ను అప్‌గ్రేడేషన్‌ను చేపట్టింది మరియు 21 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ అమలుకు సుమారుగా 102 కోట్లు ఖర్చు అవుతుంది.

### విశాఖపట్నం స్టేషన్ పునరాభివృద్ధి



- తూర్పు కోస్తా రైల్వే విశాఖపట్నం స్టేషన్‌ను నవంబర్ 2022లో అప్‌గ్రేడ్‌షన్‌ను చేపట్టింది మరియు 36 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ అమలుకు సుమారుగా 450 కోట్లు ఖర్చు అవుతుంది.

# అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి పథకం



- రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ కోసం "అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి పథకం" పేరుతో ఒక విధానం రూపొందించబడింది. ఈ పథకం ద్వారా స్టేషన్ యొక్క అవసరాలు మరియు ఆదరణకు అనుగుణంగా, టర్మ్ విజన్‌తో నిరంతర ప్రాతిపదికన స్టేషన్‌ల అభివృద్ధికి ఉద్దేశించబడినది.
- ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని 60 స్టేషన్లను గుర్తించి పనులు కొనసాగుతున్నాయి.

# ప్రయాణికుల వసతుల కల్పన

**ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు మరియు ప్లాట్‌ఫాం ఎక్స్‌టెన్షన్‌లు మొ॥నవి అపరిమిత బడ్జెట్‌తో భద్రతకు సంబంధించిన అంశాలుగా పరిగణింపబడుతున్నాయి**

- పాదచారుల వంతెనలు
- ఎస్కలేటర్లు
- లిఫ్టులు
- ప్లాట్‌ఫాం ఎక్స్‌టెన్షన్‌లు

### గత 9 సంవత్సరాలలో

- 79 పాదచారుల వంతెనలు నిర్మింపబడినవి
- 34 ఎస్కలేటర్లు ఏర్పాటు
- 56 లిఫ్టులు ఏర్పాటు
- 107 ప్లాట్‌ఫాం ఎక్స్‌టెన్షన్‌లు పూర్తి చేయబడినవి

### జరుగుతున్న పనులు

- 2 ఎస్కలేటర్లు
- 5 లిఫ్టులు

### ప్రతిపాదనల్లో ఉన్నవి

- 1 ఎస్కలేటరు



కర్నూలు సిటీ స్టేషనులో ఎస్కలేటర్




గుంటూరు స్టేషనులో లిఫ్టు



నెల్లూరు స్టేషనులో పాదచారుల వంతెన

# ప్రయాణికుల భద్రత

- తిరుపతి, సత్యసాయి ప్రశాంతి నిలయం మరియు విశాఖపట్నం రైల్వే స్టేషనులలో సమగ్ర భద్రతా వ్యవస్థ కోసం 42 కెమెరాలు ఏర్పాటు
- 35 మేజర్ రైల్వే స్టేషన్లలో 880 సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయబడినవి
- నిర్భయ నిధితో 21 స్టేషన్లలో 918 కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదన










రాజమండ్రి రైల్వే స్టేషనులో సిసిటివి నిఘా పర్యవేక్షణ

# ప్రయాణికుల భద్రత


దొంగల నుండి స్వాధీనం చేసుకున్న బంగారు నగల విలువ
(రూ. లక్షల్లో) సం॥నికి




దళారీలను అడ్డుకొని వారి నుండి జరిమానాల రూపంలో వసూలు
చేసిన మొత్తం (రూ. వేలల్లో) సం॥నికి





ప్రయాణికులు మరచిపోయిన లగేజీని అప్పగించిన
సగటు కేసుల సంఖ్య సం॥నికి



# ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు : సరుకు రవాణా

- 4 ప్రయివేటు సైడింగ్‌లు ప్రారంభించబడిన ప్రదేశాలు
  - మెసర్స్ రామ్‌కో సిమెంట్స్ లిమిటెడ్, నారసింగపల్లి
  - మెసర్స్ హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భాకరాపేట
  - మెసర్స్ పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బుగ్గానపల్లె
  - మెసర్స్ జెఎస్‌డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్, పాణ్యం
- అనపర్తి, విశాఖపట్నం మరియు నారసింగపల్లిల వద్ద కొత్త ప్రయివేటు సరుకు రవాణా టర్మినళ్ళు ప్రారంభించబడినవి
- నక్కనదొడ్డి వద్ద మెసర్స్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ మరియు తుమ్మలచెరువు వద్ద మెసర్స్ చెట్టినాడ్ సిమెట్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రెండు గతి–శక్తి మల్టీ మాడల్ కార్గో టర్మినల్ ఏర్పాటు
- జగ్గయ్యపేట వద్ద కంటైనర్‌లలో సిమెంట్ లోడింగ్ కోసం నూతన కంటైనర్ టర్మినల్ ప్రారంభం
- సరుకును రవాణా చేయడం కోసం ప్రారంభించబడిన 13 కొత్త స్టేషన్లు:

- బనగానపల్లె
- వెల్దుర్తి
- కృష్ణాపురం
- నిడిగుంటపాలెం
- పాణ్యం
- పెనుకొండ
- చీపురుపల్లి
- నాగసముద్రం
- కోట బొమ్మాళి
- జంగాలపల్లె
- ప్రసన్నాయనపల్లి
- గుంతకల్లు వెస్ట్
- ముద్దనూరు








అనపర్తి వద్ద ప్రయివేటు సరుకు రవాణా టర్మినల్

# కోవిడ్-19 సమయంలో పార్సిల్ & సరుకు రవాణాకు చొరవలు

- లాక్‌డౌన్ సమయంలో దేశవ్యాప్తంగా నిత్యావసరాలను సరఫరా చేసేందుకు నిరంతరాయంగా సరుకు రవాణా రైళ్ళు నడుపబడినవి
- ఆహార సరఫరాను సమతుల్యం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు 6.6 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు రవాణా చేయబడినవి
- ఆంధ్రప్రదేశ్‌లోని రెడ్డిపాలెం మరియు తాడేపల్లిగూడెం నుండి సరిహద్దులు దాటి బంగ్లాదేశ్‌కు 20 రేక్స్‌లలో నిత్యావసర సరుకులను రవాణా చేయడం జరిగింది
- ఆంధ్రప్రదేశ్‌లోని పెనుకొండ నుండి నేపాల్ దేశానికి 100 కార్లతో కూడిన 33 రేక్స్ నడపడం జరిగింది

**లాక్‌డౌన్ సమయంలో చేపట్టబడిన సరిక్రొత్త ట్రాఫిక్**

- తాడిపత్రి నుండి రీఫర్ కంటైనర్ల లోడింగ్
- తాడెపల్లిగూడెం మరియు రేపల్లె నుండి ఎండు మిర్చి లోడింగ్
- కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ నుండి పారిశ్రామిక ఉప్పు లోడింగ్
- కడపా మరియు ఒంగోలు నుండి చిరుదాన్యాలు లోడింగ్
- రేపల్లె ఒంగోలు మరియు నంద్యాల నుండి జొన్నలు లోడింగ్
- గూడూరు నుండి సిలికా స్యాండ్ లోడింగ్



# పార్సిల్ రైళ్ళు

- వివిధ ప్రదేశాలకు సమయసారణి ప్రకారం 138 పార్సిల్ రైళ్ళు నడుపబడినవి
- 4 లక్షల టన్నుల పార్సిళ్ళు రవాణా చేయబడినవి
- రెడ్డిపాలెం నుండి 5,035 టన్నుల ఎండు మిర్చి 11 రైళ్ళలో బంగ్లాదేశ్‌కు రవాణా



# దూద్ దురంతో ప్రత్యేక రైళ్ళు

- కోవిడ్-19 సమయంలో, పాల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంట నుండి న్యూఢిల్లీకి దూద్ దురంతో ప్రత్యేక రైలు ప్రవేశపెట్టబడినది
- 628 రైళ్ళ ద్వారా సుమారు 15 కోట్ల లీటర్లకు పైగా పాలు రవాణా చేయబడినవి



# ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ స్టేషన్లకు దేశంలోని తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాల నుండి 250 పైగా ట్యాంకర్ల ద్వారా 4,824 ఎమ్‌టీల ద్రవ రూప వైద్య ఆక్సిజన్ సరఫరా చేయబడింది



# కిసాన్ రైళ్ళు

- రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు మరింత ఎక్కువ ధర లభించేలా చూడడం, రవాణాలో వారి ఉత్పత్తులు చెడిపోకుండా మరింత వేగవంతంగా ప్రధాన మార్కెట్లకు రవాణా చేయడంలో సహాయకారిగా ఉండేందుకుగాను కిసాన్ రైళ్ళు ప్రవేశపెట్టబడినవి
- భారతదేశంలో రెండవది, దక్షిణ భారత దేశంలో మొదటిదైన కిసాన్ రైలును సెప్టెంబర్ 09, 2020న ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం రైల్వే స్టేషన్ నుండి ఢిల్లీలోని ఆదర్శ్‌నగర్ స్టేషన్‌కు నడపడం జరిగింది
- ఇప్పటి వరకు 114 రేక్స్ గల కిసాన్ రైళ్ళలో 33,660 టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేయబడ్డాయి







# శ్రామిక్ ప్రత్యేక రైళ్ళు

- 16 స్టేషన్ల నుండి 85 శ్రామిక్ ప్రత్యే రైళ్ళు నడుపబడి 1 లక్ష పైచిలుకు ప్రయాణికులను దేశంలోని వివిధ ప్రాంతాలకు చేర్చడం జరిగింది

| 16 | 85 | 1,02,971 |
|---|---|---|
| స్టేషన్లు | రైళ్ళు | ప్రయాణికులు |








# కోవిడ్-19 సమయంలో మౌళిక సౌకర్యాల నిర్వహణ

- ప్రధానమైన మౌళిక సౌకర్యాల నిర్వహణ పనుల్లో భాగంగా 43 సంవత్సరాల కాలం తరువాత గోదావరి నది మీద రైల్ కం రోడ్ వంతెన నిర్వహణ పనులు భారీగా చేపట్టబడినవి
- 89 ప్రాంతాలలో వంతెనల రీప్లేస్‌మెంట్/పునర్నిర్మాణం/ మరమ్మతు పనులు చేపట్టబడినవి
- విజయవాడ స్టేషను యార్డు వద్ద వుడెన్ సిసర్స్‌లను ప్రామాణిక పిఎస్‌సి లేఅవుట్‌లతో మరియు సిఎంఎస్ క్రాసింగ్‌లతో మార్పిడి చేయుట




గోదావరి రైల్ కం రోడ్డు వంతెన

## ట్రాక్ నిర్వహణ పనులు

- కోవిడ్-19 క్లిష్ట పరిస్థితులను ఒక సదవకాశంగా, రైళ్ళ రాకపోకలలో తగ్గుదలను ప్రయోజనకారీగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రతను పెంపొందించేందుకు ట్రాక్ నిర్వహణ పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయబడినవి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టబడిన ట్రాక్ నిర్వహణ పనులు భారతీయ రైల్వేలోనే అత్యుత్తమమైన వానిలో ఒకటిగా నిలిచినవి

**ఆంధ్రప్రదేశ్‌లో ట్రాక్ నిర్వహణా పనులు**

| క్రమ సంఖ్య | పని పేరు | 2020-21 పొడవు (కి.మీ.లలో) | 2020-21 పాయింట్లు (నెం. లలో) | 2021-22 పొడవు (కి.మీ.లలో) | 2021-22 పాయింట్లు (నెం. లలో) |
|---|---|---|---|---|---|
| 1 | ప్లెయిన్ ప్యాకింగ్ (3ఎక్స్, సిఎస్ఎం, డబ్ల్యుఎస్‌టి) | 7,656 | - | 7405 | - |
| 2 | టర్న్అవుట్ ప్యాకింగ్ (యూనిమాట్) | - | 3,429 | - | 2722 |
| 3 | బల్లాస్ట్ క్లీనింగ్ మెషీన్ (ప్లెయిన్ ట్రాక్) | 419 | - | 242 | - |
| 4 | పిక్యూఆర్ఎస్ పనులు | 103 | - | 114 | - |
| 5 | టి-28 పనులు | - | 373 | - | 235 |



పురోగతిలో ఉన్న ట్రాక్ నిర్వహణా పనులు



నారసింగపల్లి - బయ్యవరంల మధ్య కొత్త వంతెన

# క్వారంటైన్/ఐసోలేషన్ బోగీలు

- కోవిడ్-19 సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ సలహాను అనుసరించి, ఏదేని క్వారంటైన్ / ఐసోలేషన్‌కు సిద్ధంగా ఉండేందుకు బోగీలను క్వారంటైన్ / ఐసోలేషన్ బోగీలుగా మార్పు చేయడం జరిగింది
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వర్క్‌షాప్‌లు / డిపోలు, 280 బోగీలను క్వారంటైన్ / ఐసోలేషన్ బోగీలుగా మార్పు చేసాయి






**క్వారంటైన్ / ఐసోలేషన్ బోగీలు**

# రైల్వే ఆస్పత్రులలో కోవిడ్ వార్డుల ఏర్పాటు

- కోవిడ్-19 స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న రైల్వే ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి లబ్ధిదారుల కోసం విజయవాడ, విశాఖపట్నం మరియు గుంతకల్లు రైల్వే ఆస్పత్రులు కోవిడ్ కేర్ ఆస్పత్రులుగా గుర్తింపబడినవి
- విజయవాడలో గల రైల్వే ఆస్పత్రిలో 100 పడకలు ఏర్పాటు చేయబడినవి
- విశాఖపట్నంలో గల రైల్వే ఆస్పత్రిలో 70 పడకలు ఏర్పాటు చేయబడినవి
- గుంతకల్లులో గల రైల్వే ఆస్పత్రిలో 40 పడకలు ఏర్పాటు చేయబడినవి
- దీనికి అదనంగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 25 ప్రాంతాలలో మొత్తం 683 క్వారంటైన్ పడకలను కల్పించడం జరిగింది.
- విజయవాడ డివిజినల్ రైల్వే ఆసుపత్రిలో నిమిషానికి 500 లీటర్ల సామర్థ్యంగల, గుంతకల్ డివిజినల్ రైల్వే ఆసుపత్రిలో నిమిషానికి 570 లీటర్ల సామర్థ్యంగల మరియు సిఆర్ఎస్ తిరుపతి సబ్-డివిజినల్ ఆసుపత్రిలో నిమిషానికి 150 లీటర్ల సామర్థ్యంగల ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటు



గుంటూరులోని ఆర్‌పిఎఫ్ బ్యారెక్స్‌లో గల ఐసోలేషన్ వార్డు



గుత్తిలో గల క్వారంటైన్ వార్డులు

# డిజిటల్ రైలు – డిజిటల్ ఇండియా

## వేగవంతమైన ఉచిత వై-ఫై సౌకర్యం

- హాల్ట్ స్టేషన్లను మినహాయించి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలో వేగవంతమైన ఉచిత వై-ఫై నెట్‌వర్క్ సౌకర్యం కల్పించబడినది
- గత 7 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని 341 స్టేషన్లలో ఉచిత వేగవంతమైన వై-ఫై సౌకర్యం కల్పించబడినది

## డిజిపే స్టేషన్లు

- విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, గుంటూరు, రాజమండ్రి, నెల్లూరు, కర్నూలు సిటీ మరియు తెనాలి ఈ 9 రైల్వే స్టేషన్లను పూర్తి డిజిపే స్టేషన్లుగా మార్పు చేయడం జరిగింది
- టిక్కెట్ కౌంటర్లలో భీమ్, రూపే, డెబిట్ కార్డులు, ఇ-వ్యాలెట్లు మొ॥ వాటి ద్వారా నగదురహిత చెల్లింపు సౌకర్యం

## మొబైల్‌లో యుటిఎస్

- యుటిఎస్ మొబైల్ యాప్ ద్వారా పాన్ ఇండియా స్థాయిలో ప్లాట్‌ఫాం టిక్కెట్లు, సీజన్ టిక్కెట్లతో సహా ఏ స్టేషను నుండి మరే స్టేషనుకైనా కాగితరహిత అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లు కొనుగోలు సౌకర్యం












# స్వచ్ఛ రైలు – స్వచ్ఛ భారత్

- 37 జతల రైళ్ళలో ఆన్‌బోర్డు హౌస్‌కీపింగ్ సేవల అమలు
- 36 స్టేషన్లలో మెకనైజ్డ్ క్లీనింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది
- 4 స్టేషన్లలో అమలులో ఉన్న క్లీన్ ట్రైన్ స్టేషన్ (సిటిఎస్) వ్యవస్థ
- 7 కోచింగ్ డిపోలలో అందుబాటులో ఉన్న మెకనైజ్డ్ క్లీనింగ్ వ్యవస్థ
- కాకినాడ వద్ద ఆటోమెటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్ ఏర్పాటు
- ఉతికిన లెనిన్ సరఫరాకు విజయవాడ, కాకినాడ మరియు తిరుపతి వద్ద మెకనైజ్డ్ “బూట్” లాండ్రీల ఏర్పాటు
- గుంతకల్లు, విజయవాడ మరియు గుంటూరు వద్ద కంపోస్ట్ ప్లాంట్స్ ఏర్పాటు
- 43 స్టేషన్లలో ప్లాస్టిక్ సీసాల క్రషింగ్ చేసే యంత్రాలు ఏర్పాటు



గుంతకల్లు స్టేషన్ వద్ద కోచ్ శానిటైజేషన్



గుంటూరు స్టేషను వద్ద మెకనైజ్డ్ క్లీనింగ్



విజయవాడ స్టేషను వద్ద ‘క్లీన్ ట్రైన్ స్టేషను’ ప్రక్రియ




ఆన్‌బోర్డ్ హౌస్‌కీపింగ్ సేవలు

# పర్యావరణహిత చర్యలు




విజయవాడ స్టేషనులో ఎల్ఈడి వెలుగులు



గుంటూరు రైల్వే స్టేషనులో ఎల్ఈడి వెలుగులు

**సౌర విద్యుత్ ఉత్పత్తి**

➢ 600కు పైగా ప్రదేశాలలో 5.6 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్యానెళ్ళ ఏర్పాటు

**సౌర విద్యుత్ ఫలకాలతో ప్లాట్‌ఫాం పైకప్పుల నిర్మాణం**

➢ విజయవాడలో ప్లాట్‌ఫాం పైకప్పు పై 130 కిలోవాట్ల సామర్థ్యం గల బిఐపివి సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు

➢ తెనాలి, వినుకొండ & నిడదవోలు స్టేషన్లలో ప్లాట్‌ఫాం పైకప్పు పై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

**ఎల్ఈడీ అమరికలు**

➢ అన్ని రైల్వే స్టేషన్లు, రైల్వే కాలనీలు, వీధి దీపాలు, ఎల్‌సి గేట్లు వద్ద ఎల్ఈడి దీపాల ఏర్పాటు

**సన్‌లైట్ పైప్ టెక్నాలజీ**

➢ 102 ప్రదేశాలలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ డేలైట్ పైపుల ఏర్పాటు

**ఎనర్జీ న్యూట్రల్ స్టేషన్లు**

➢ 16 స్టేషన్లు ఎనర్జీ న్యూట్రల్‌గా రూపొందించబడినవి

**శుద్ధి ప్లాంట్లు**


➢ 6 ప్రాంతాలలో – తిరుపతి (2), విజయవాడ (2), గుంతకల్, గుత్తి

**మురుగు శుద్ధి ప్లాంటు**

➢ 3 ప్రాంతాలలో – విజయవాడ (2) & తిరుపతి

**నీటి రీసైక్లింగ్ ప్లాంట్**

➢ 3 ప్రాంతాలలో – గుంటూరు, రాయణపాడు మరియు విశాఖపట్నం






ఎనర్జీ న్యూట్రల్ స్టేషన్ – కడియం



విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద సోలార్ COP

# పర్యావరణహిత చర్యలు

## కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ - ఇండియన్ గ్రీన్ బిల్డింగ్స్ కౌన్సిల్ (ఐజిబిసి-సిఐఐ) ద్వారా గ్రీన్-కో సర్టిఫికేషన్ అవార్డు



రైల్ వికాస్ భవన్, గుంటూరు - "ప్లాటినం రేటింగ్"



డిఆర్ఎం కార్యాలయం, గుంతకల్లు - "ప్లాటినం రేటింగ్"




విశాఖపట్నం రైల్వే స్టేషన్ - "ప్లాటినం రేటింగ్"




విజయవాడ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలోని ఓపిడి బిల్డింగ్ - "ప్లాటినం రేటింగ్"



వ్యాగన్ వర్క్‌షాప్ రాయనపాడు - "గోల్డ్ రేటింగ్"



క్యారేజీ రిపేర్ షాప్, తిరుపతి - "గోల్డ్ రేటింగ్"



తిరుపతి రైల్వే స్టేషను - "గోల్డ్ రేటింగ్"



విజయవాడ రైల్వే స్టేషన్ - "గోల్డ్ రేటింగ్"




గుంతకల్లు రైల్వే స్టేషన్ - 'గోల్డ్ రేటింగ్"




డీజిల్ లోకోషెడ్, విజయవాడ - 'గోల్డ్ రేటింగ్"




డీజిల్ లోకోషెడ్, విశాఖపట్నం - "గోల్డ్ రేటింగ్"



డీజిల్ లోకోషెడ్, గుత్తి & గుంతకల్లు - "సిల్వర్ రేటింగ్"

# భవిష్యత్ ప్రణాళిక

## 2014 ముందుగా మంజూరు చేయబడిన ముఖ్యమైన ప్రాజెక్టుల పురోగతి

### కొత్త లైను ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | కోటిపల్లి-నర్సాపూర్ | 2,120 | 57 | పురోగతిలో కలదు |
| 2 | గూడూరు-దుగ్గరాజపట్నం | 761 | 42 | మంజూరు చేయబడినది |
| 3 | నడికుడి-శ్రీకాళహస్తి | 2,289 | 309 | 46 కిమీ. పూర్తి చేయబడినవి |
| 4 | కుంభం-ప్రొద్దుటూరు | 829 | 142 | మంజూరు చేయబడినది |
| 5 | కొండపల్లి-కొత్తగూడెం | 616 | 125 | మంజూరు చేయబడినది |
| 6 | కడప - బెంగుళూరు | 1,729 | 255 | 21 కిమీ. పూర్తి చేయబడినవి |
| 7 | భద్రాచలం - కొవ్వూరు | 1,445 | 151 | మంజూరు చేయబడినది |
| 8 | రాయదుర్గ్ - తుంకూరు | 1,010 | 213 | ఎపి భాగం పూర్తి (83 కిమీ) |
| 9 | మారికుప్పం - కుప్పం | 162 | 17 | పురోగతిలో కలదు |
| 10 | మాచర్ల - నల్లగొండ | 458 | 81 | మంజూరు చేయబడినది |
| 11 | కాకినాడ - పిఠాపురం | 220 | 21.5 | మంజూరు చేయబడినది |

### డబ్లింగ్, మూడవ లైను మరియు విద్యుదీకరణ ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | గుంటూరు - తెనాలి **(విద్యుదీకరణతో డబ్లింగ్)** | 147 | 24 | పూర్తి |
| 2 | కాజీపేట - విజయవాడ (3వ లైన్ మరియు విద్యుదీకరణ) | 1,821 | 220 | 33 కిమీ పూర్తి |
| 3 | విజయవాడ - గుడివాడ/ మచిలీపట్నం - భీమవరం/ నర్సాపూర్ - నిడదవోలు (విద్యుదీకరణతో సహా డబ్లింగ్) | 1,504 | 221 | విద్యుదీకరణతో పూర్తి |
| 4 | గుంతకల్లు - బళ్ళారి (విద్యుదీకరణ) | 21 | 49 | పూర్తి చేయబడినది |



గుడివాడ - భీమవరం సెక్షనులో మోటూరు - ఆకివీడుల మధ్య డబుల్ లైను పనులు

# భవిష్యత్ ప్రణాళిక

## 2014 నుండి మంజూరు చేయబడిన ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి

### కొత్త లైను ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | విజయవాడ - గుంటూరు వయా అమరావతి | 2,680 | 106 | మంజూరు చేయబడినది |
| 2 | రేణిగుంట, గుత్తి, విజయవాడ, విజయనగరంల వద్ద బై-పాస్ లైన్లు | 700 | 700 | గుత్తి బైపాస్ పూర్తి మిగిలినది పురోగతిలో |
| 3 | పెందుర్తి - సింహాచలం (ఉత్తరం) మధ్య రైల్వే ఫ్లైఓవర్ | 184 | 8 | 2023లో మంజూరు |

### డబ్లింగ్ లైను ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | కల్లూరు - గుంతకల్లు (విద్యుదీకరణతో) | 323 | 41 | పూర్తి చేయబడినది |
| 2 | గుంటూరు - గుంతకల్లు (విద్యుదీకరణతో) | 3,571 | 443 | 206 కిమీ. పూర్తి చేయబడినది |
| 3 | గుత్తి - ధర్మవరం (విద్యుదీకరణతో) | 636 | 90 | 59 కిమీ. పూర్తి చేయబడినవి |
| 4 | కొత్తవలస - గోరాపూర్ (విద్యుదీకరణతో) | 1,840 | 105 | 26 కిమీ. పూర్తి చేయబడినవి |
| 5 | ధర్మవరం-కాట్పాడి (విద్యుదీకరణతో) | 2,900 | 290 | 2020లో మంజూరు చేయబడినది |
| 6 | గుంటూరు - పొందుగుల | 1,050 | 105 | 2020లో మంజూరు చేయబడినది |
| 7 | కర్నూలు సిటీ - డోన్ | 540 | 54 | 2020లో మంజూరు చేయబడినది |
| 8 | ధర్మవరం - విదురాశ్వర్థ (విద్యుదీకరణతో) | 702 | 97 | పురోగతిలో ఉంది |
| 9 | గుత్తి - పెండేకల్లు | 352 | 29 | పురోగతిలో ఉంది |

### మూడవ లైను ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | దువ్వాడ - విజయవాడ (విద్యుదీకరణతో) | 3,873 | 335 | పురోగతిలో ఉంది |
| 2 | విజయవాడ - గూడూరు (విద్యుదీకరణతో) | 3,246 | 288 | 158 కిమీ పూర్తిచేయబడింది |
| 3 | విజయనగరం - కూనేరు | 1,000 | 100 | పురోగతిలో ఉంది |
| 4 | విజయనగరం - ఇచ్ఛాపురం | 1,920 | 192 | పురోగతిలో ఉంది |

### విద్యుదీకరణ ప్రాజెక్టులు

| వ. నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (రూ. కోట్లలో) | పొడవు (కిమీ.లలో) | ప్రాజెక్టు ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | నల్లపాడు - పగిడిపల్లి | 296 | 285 | పూర్తి చేయబడినది |
| 2 | కర్నూలు సిటీ - డోన్ | 70 | 55 | పూర్తి చేయబడినది |
| 3 | తెనాలి - రేపల్లె | 26 | 34 | పూర్తి చేయబడినది |
| 4 | నంద్యాల - ఎర్రగుంట్ల | 111 | 123 | పూర్తి చేయబడినది |
| 5 | ధర్మవరం - పాకాల | 210 | 228 | పూర్తి చేయబడినది |
| 6 | కొత్తవలస - పలాస | 180 | 177 | పురోగతిలో ఉంది |
| 7 | విజయనగరం - కూనేరు | 110 | 100 | పూర్తి చేయబడినది |
| 8 | నౌపాడ - పాతపట్నం | 34 | 34 | పురోగతిలో ఉంది |
| 9 | గుత్తి - ధర్మవరం (సింగిల్ లైన్) | 100 | 90 | పూర్తి చేయబడినది |

# భవిష్యత్ ప్రణాళిక

### నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు వివరములు

- ఫేజ్- 1 పిడుగురాళ్ళ - శ్యావల్యపురం (46 కిమీ)
- ఫేజ్- 2 గుండ్లకమ్మ - దర్శి (27 కిమీ)
- ఫేజ్- 3 దర్శి - కనిగిరి (52 కిమీ) మరియు వెంకటగిరి - అట్లూరిపాడు 15 కిమీ)
- ఫేజ్- 4 కనిగిరి - పామూరు (35 కిమీ) మరియు అట్లూరిపాడు - వెంకటాపురం (43 కిమీ)
- ఫేజ్- 5 పామూరు - ఓబులాయపల్లె - వెంకటాపురం (90 కిమీ)
- ఉచితంగా భూమితో 50% వ్యయ భాగాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరిస్తుంది

### కొత్త ప్రాజెక్టు ప్రయోజనాలు

- చెన్నై - విజయవాడల మధ్య అత్యంత రద్దీగా మారిన చెన్నై - హౌరా కారిడార్ రైల్వే లైనుకు ప్రత్యామ్నాయం
- ఏ విధంగానూ రైల్వేతో అనుసంధానించబడని ప్రదేశాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం
- ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల మారుమూల ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేయూత
- ఈ ప్రాంతంలో గల అత్యంత విలువైన ఖనిజాలను మార్కెట్ ప్రాంతాలకు తరలించడంలో రవాణారీత్యా ప్రయోజనాలు


### ప్రస్తుత పరిస్థితి

- పిడుగురాళ్ళ - శ్యావల్యపురంల మధ్య 46 కిమీ.ల ఫేజ్ -1 పనులు పూర్తి చేయబడినవి.

**నడికుడి-శ్రీకాళహస్తి (308.70 కిమీ) కొత్త లైను**



నడికుడి - శ్రీకాళహస్తి కొత్త లైను
వయా పిడుగురాళ్ళ, దర్శి, ఆత్మకూరు
(ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా)




**మంజూరు చేయబడిన సంవత్సరం: 2011-12**
**అంచనా విలువ ₹ 2,289 కోట్లు**

# భవిష్యత్ ప్రణాళిక

అన్ని ప్రధాన మార్గాలలో డబుల్ లైన్ ట్రాక్‌లు

సంపూర్ణ విద్యుదీకరణ వ్యవస్థ

పలు నూతన శ్రేణి రైలు సర్వీసులు

స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ప్రయాణికుల సౌకర్యాలతో ఆధునీకరించబడిన స్టేషన్ భవనాలు




IRCTC
R.O WATER


R.O WATER










FOR PASSENGERS
SMART CARD FOR PASSENGERS
5

భారతీయ రైల్వే

